విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 19 డిసెంబరు 2025 | 8 పేజీలు

ఓజిలి తహశీల్దార్ సస్పెన్షన్

– ఆదాయ రికార్డుల లోపాలపై సీసీఎల్ఏ చర్య

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా ఓజిలి మండలం వీర్లగుణపాడు గ్రామంలోని సర్వే.నెం.74 భూములకు సంబం ధించిన ఆదాయ రికార్డుల పరిశీలనలో నిర్లక్ష్యం, విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలపై ఓజిలి మండల తహశీ ల్దార్ ఎ.పద్మావతిని భూమి పరిపాలన ముఖ్య కమిషనర్ (సీసీఎల్ఏ) జి.జయలక్ష్మి ఐఏఎస్ తక్షణమే సస్పెండ్ చేస్తూ బుధవారం ఆదే శాలు పంపారు. అసైన్డ్ భూముల విషయంలో వెబ్‌ల్యాండ్ ఎంట్రీలు, అసైన్‌మెంట్ రిజిస్టర్, అడంగల్, క్షేత్ర స్థితిగతులను సమగ్రంగా పరిశీలించకుండా నిర్ణయాలు తీసుకున్నట్లు విచార ణలో తేలింది. భూమి కేటాయింపులపై స్పష్టత లేకపోయినా, పీజీఆర్ఎస్ పిటిష న్లపై తప్పుదారి పట్టించే ఎండార్స్‌మెంట్‌లు జారీ చేసినట్లు పేర్కొన్నారు. వీఆర్ఓ నివేదికలను సరిగా పరిశీలించకపోవడం, తరువాత ఫైల్‌లో నివేదికలు

2లో

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు...

ప్రభుత్వం స్వస్తి పలకాలి

- ప్రజారోగ్యంపై దాడి
- నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలి
- పీ పీ పీ విధానాన్ని ఉపసంహరించుకోవాలి
- ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తిరుపతి, చిత్తూరు కలెక్టరేట్ల వద్ద సిపిఐ నిరసన

తిరుపతిలో: రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ (పబ్లిక్ - ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానం పేరుతో ప్రైవేటీకరించాలనే కూటమి ప్రభు త్వ నిర్ణయానికి వ్యతిరేకంగా భారత సిపిఐ ఆధ్వ ర్యంలో గురువారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐతో పాటు అనుబంధ సంఘాల నాయకులు,

2లో

చిత్తూరులో: మెడికల్ కళాశాలలను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు కరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు గురువారం చిత్తూరు అపోలో మెడికల్ కాలేజీ ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి గోపీనాథ్ నాయకత్వం వహించారు ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ మంగళగిరి పాదయాత్రలో నారా లోకేష్ మేము అధికారంలోకి వస్తే 107, 108 జీవోలను రద్దు చేసి మా ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు అన్నిటిని నిర్వహిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తుంగలో తొక్కడం ప్రజలు గమనిస్తున్నారు. ప్రజా ఆరోగ్య రంగాన్ని పిపిపి పేరుతో ప్రైవేటుపరం చేయడం వల్ల ప్రభుత్వ భూములు,

2లో

మరో మైలురాయిని అధిగమించిన శ్రీసిటీ-వీఆర్వీ పరిశ్రమ

ఈజిప్ట్‌కు భారీ లిక్విడ్ నైట్రోజన్ ట్యాంక్ ఎగుమతి

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రీసిటీలోని క్రయోజెనిక్ ట్యాంకుల తయారీ అగ్రగామి సంస్థ యుఎస్ఏ చార్ట్ ఇండస్ట్రీస్ కు చెందిన వీఆర్వీ ఆసియా పసిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ, అత్యాధునిక క్రయోజెనిక్ సాంకేతికతతో తయారైన భారీ లిక్విడ్ నైట్రోజన్ స్టోరేజ్ ట్యాంక్‌ను ఈజిప్ట్‌లోని ప్రముఖ సంస్థ ఎయిర్ లిక్విడ్‌కు ఎగుమతి చేయడం ద్వారా మరో ప్రధాన మైలురాయిని అధిగమించింది.531 కిలోలీటర్ల సామర్థ్యం,168 టన్నుల బరువు,సుమారు 39 మీటర్ల పొడవు,5.45 మీటర్ల వ్యాసం కలిగిన ఈ ట్యాంక్ క్రయోజెనిక్ ఇంజినీరింగ్‌లో అత్యున్నత ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తోంది.ఈ భారీ నిర్మాణాన్ని చెన్నై పోర్ట్‌కు తరలించేందుకు ప్రత్యేక మల్టీ-యాక్సిల్ లాజిస్టిక్స్‌ను వినియోగించారు.ఈ ఎగుమతిని

2లో

కొండ కోనలను సైతం వదలని...

మట్టి మాఫియా...!

- మట్టి టిప్పర్ల జోరు.. కాసులు ఎవరి జేబులోకి?
- ఖనిజ సంపదన కొల్లగొడుతున్నా చోద్యం చూస్తున్న అధికారులు

2లో

ఓజిలి తహశీల్దార్ సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి) చేర్చడాన్ని కూడా అధికార దుర్వినియోగంగా సీసీఎల్ఏ గుర్తించిందని, ఈ చర్యల వల్ల ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉండటంతో, ఏపీ సివిల్ సర్వీసెస్ (సిసిఏ) నియమాలు 1991 ప్రకారం క్రమశిక్షణా చర్యలు పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగించాలని ఆదేశించారు. సస్పెన్షన్ కాలంలో ఎఫ్ఆర్.53 కింద జీవనాధార భత్యం చెల్లించనున్నారు. ఉత్తర్వులను తక్షణమే అమలు చేసి తదుపరి నివేదిక సమర్పించాలని తిరుపతి జిల్లా కలెక్టర్‌కు సీసీఎల్ఏ ఆదేశాలు జారీ చేశారు.

మట్టి మాఫియా...!

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ పరిధిలోని మల్లెమడుగు పరిసర ప్రాంతాల్లో కొండలను గుట్టలను భారీ యంత్రాలతో తవ్వి అక్రమ మట్టి రవాణా జరుగుతున్న పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు..రెవెన్యూ అధికారులు..రాత్రి పగలు తేడా లేకుండా టిప్పర్లతో రోడ్లను నాశనం చేస్తూ మట్టి అక్రమ రవాణా చేస్తున్నారు. నిత్యం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న హైవేకి కూత వేటు దూరంలోనే జరుగుతున్న అధికారులు మాత్రం కళ్ళు తెరుచుకొని చోద్యం చూస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు?యంత్రాలు,టిప్పర్ల శబ్దాలతో రాత్రి పగలు తేడా లేకుండా మట్టి అక్రమ రవాణా జరుగుతుండడంతో చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇది ఇలాగే కొనసాగితే ముందు తరాలవారికి ప్రకృతి వనరులు కనుమరుగయ్యే అవకాశం కనిపిస్తుంది.ప్రకృతిలో జీవిస్తున్న మూగ జీవులు, జంతువులు సైతం కనుమరుగయ్యే అవకాశం ఉంది. డ్రోన్ల నిగా ఉన్నప్పటికీ మట్టి, గ్రావెల్ తరలింపుకి సాహసిస్తుండడంలోని ఆంతర్యం ఏమిటో అంతు చిక్కని ప్రశ్నగా మారింది.ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పదవ తరగతి ఫలితాలలో..

100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

- ఆర్ జె డి శామ్యూల్

విశాలాంధ్ర - పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం,ఐరాల మండలం లోనిపదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులు విద్యను అభ్యసించాలని ఆర్జెడి శామ్యూల్ పిలుపునిచ్చారు. గురువారం ఐరాల మండలం వైయస్ గేటు సమీపంలోని ఎంపీపీఎస్, ఎం పై పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్జెడి మాట్లాడుతూ ఎస్ ఎస్ సి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పరిశీలించారు. విద్యార్థులు శ్రద్ధతో ఇష్టపూర్వకంగా విద్యను అభ్యసించి నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే విధానంలో మార్పులు చేసుకుని విద్యార్థి ఆలోచనలను పరిగనలోకి తీసుకొని విద్యను బోధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి ప్రగతిని ఆరా తీశారు. స్టాప్ మీటింగ్ ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ప్రధానోపాధ్యాయులు కె. భాను ప్రసాద్ రావు, ఏ సి ఎం ఓ మధుసూదన్ నాయుడు , సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్వస్తి పలకాలి

తిరుపతిలో:

(మొదటి పేజీ తరువాయి) కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైద్య విద్యా వ్యవస్థను కూల్చివేసి కార్పొరేట్ వైద్యానికి తలుపులు తెరవడమే కూటమి ప్రభుత్వ అసలు లక్ష్యమని విమర్శించారు. గతంలో వైసీపీ ప్రభుత్వం మెడికల్ సీట్లు అమ్ముకుంటోందని ఆరోపించిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తరువాత మరింత ముందుకెళ్లి మొత్తం మెడికల్ కళాశాలలనే ప్రైవేటీకరించేందుకు ప్రయత్నించడం దారుణమని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేట కరణకు గురైతే పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు వైద్య విద్య ఎలా అందుతుందో కూటమి ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో వైద్యం పూర్తిగా కార్పొరేట్ సంస్థలకే పరిమితమైందని, సామాన్య ప్రజలు చికిత్స ఖర్చులు భరించలేక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ పూర్తిగా విఫలమయ్యారని, ఆయనకు ఆ పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని పేర్కొంటూ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ, సిపిఐ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగిస్తున్నామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెట్టే విధానాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. వైజాగ్ భూములను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టిన ఘటన ఇందుకు నిదర్శనమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒక్క కొత్త పాఠశాలగానీ, కళాశాలగానీ, మెడికల్ కళాశాలగానీ నిర్మించలేదని గుర్తు చేశారు. అలాంటి కూటమి ప్రభుత్వానికి, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించే అర్హత ఏమిటని ప్రశ్నించారు. వైద్య విద్యను నిర్వీర్యం చేసి కార్పొరేట్ వైద్యానికి పరిమితం చేయాలనే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ కళాశాలల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయకపోతే ఉద్యమా లను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ, వైద్య విద్యను డబ్బున్న వర్గాలకు మాత్రమే పరిమితం చేయాలనే ఉద్దేశంతో చంద్ర బాబు నాయుడు, నారా లోకేష్‌లు పనిచేస్తున్నారని విమర్శించారు. డబ్బున్న వారి వారసులే డాక్టర్లు కావాలన్న విధంగా కూటమి ప్రభుత్వ విధానాలు ఉన్నాయని తన గళం తో కూటమి ప్రభుత్వ కుట్రలను పాట పాడుతూ తీవ్రంగా విమర్శించారు. సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించాలనే చంద్రబాబు నాయుడు ఆలోచనా విధానమే 2004లో ఆయన ఓటమికి కారణమైందని గుర్తు చేశారు. 2014లో 'మేము మారాం' అంటూ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి మళ్లీ అదే ప్రైవేటీకరణ విధానాలను అమలు చేశారని విమర్శించారు. 2022 తర్వాత నారా లోకేష్ పాదయాత్రలో రాష్ట్రాన్ని కాపాడుకుందాం, విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాలను, ప్రభుత్వ ఆస్తులను రక్షించుకుందాం అంటూ హామీలు ఇచ్చి ఇప్పుడు తిరిగి ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇది ఇలాగే కొనసాగితే 2029 ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయమని హెచ్చరించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు పాల్పడితే ప్రజా ఉద్యమాలు ఆగవని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి హెచ్ ప్రభాకర్ కే రాధాకృష్ణ జనమాల గురవయ్య , వి ఉదయ్ కుమార్ బి నదియా నగర నాయకులు ఎన్ డి రవి కే పద్మనాభ రెడ్డి మహేంద్ర ఎన్ శ్రీరాములు ఎన్ శివ కేవైరాజా ప్రవీణ్ కుమార్ హరికృష్ణ ఎన్ మంజుల చారులత విజయ లక్ష్మీ ప్రమీల అలివేలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్వస్తి పలకాలి

చిత్తూరులో:

(మొదటి పేజీ తరువాయి) ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి వెళితే నిరుపేదలకు మెరుగైన వైద్యం అందదని తీవ్రంగా విమర్శించారు .వైద్య విధానాన్ని ప్రైవేటీకరణ చేస్తే సామాన్య మధ్యతరగతి ప్రజలకు వైద్యం దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు . రాష్ట్రంలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేసే ఉద్దేశంతో ప్రభుత్వం జీ.వో నెంబర్ 590 ని జారీ చేయడం దుర్మార్గపు చర్య అన్నారు ఇది కేవలం వైద్య విద్య వెనుక ఉన్న సామాజిక లక్ష్యాన్ని దెబ్బతీస్తుందని నాగరాజు వాపోయారు .మెడికల్ కాలేజీలు పి పి పి విధానం వల్ల ప్రభుత్వ భూములు భవనాలు కాలేజీల ఆసుపత్రులు సుమారు 60 ఏళ్ల పాటు కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లి పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రైవేటీకరణ వలన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు విద్యార్థులు డాక్టర్లు కోర్సు కు కోట్లాది రూపాయలు చెల్లించి చదివే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు .ప్రభుత్వం చేస్తున్న పిపిపి విధానాల వల్ల ధనవంతులే చదువుకునే అవకాశం ఉంది తప్ప పేదలు చదువుకునే పరిస్థితి లేదన్నారు .ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలు విధానాన్ని ఉపసంహరించుకొని 107, 108,490 జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమ చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు గోపీనాథ్, మణి, దాసరి చంద్ర, విజయ గౌరీ, రమాదేవి, పెద్ద రెడ్డి కవిత,జమిలబి, కుమారి, కోమల, బాలాజీ రావు, లతా రెడ్డి, గుర్రప్ప,రఘు, మునిరత్నం నాయుడు, ఫైరోజ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సంజయ్, వసంత్, రమ్య, యామిని చైతన్యశ్రీ, భార్గవ్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

మరో మైలురాయిని అధిగమించిన శ్రీసిటీ

(మొదటి పేజీ తరువాయి) 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి గొప్ప విజయంగా అభివర్ణించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ప్రపంచ స్థాయి క్రయోజెనిక్ ఇంజినీరింగ్‌లో వీఆర్వి ప్రతిభను ఇది మరింత బలపరుస్తుందని అన్నారు.శ్రీసిటీలో మొట్టమొదటి కంపెనీగా అడుగుపెట్టిన విఆర్వి,స్థానిక మరియు అంతర్జాతీయ స్థాయిలో ఏరోస్పేస్,హెల్త్‌కేర్ వంటి కీలక రంగాలకు తమ ఉత్పత్తులను సరఫరా చేసే గ్లోబల్ సంస్థగా ఎదిగిందని ఆయన పేర్కొన్నారు.ఇస్రోతో భాగస్వామ్యం కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రాణాలను కాపాడే ఆక్సిజన్ మౌళిక వసతుల సరఫరా వంటి ఘన చరిత్ర కలిగిన విఆర్వి తాజ ఎగుమతితో క్రయోజెనిక్ టెక్నాలజీలో ప్రపంచ స్థాయిలో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో...

ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర- కుప్పం: కుప్పం - పలమనేరు జాతీయ రహదారి పై కుప్పం రూరల్ సి ఐ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు ప్రతి పౌరుడి బాధ్యత. ట్రాఫిక్ నియమాలను పాటించడం, వేగ నియంత్రణ పాటించడం, వాటితో పాటు హెల్మెట్ వాడకం తప్పనిసరి అలవాటుగా మార్చుకోవాలి అని పలువురు వాహనదారులకు తెలిపారు. కుప్పం రూరల్ సి.ఐ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ పలు ఆక్సిడెంట్లు జరిగిన సమయంలో హెల్మెట్ లేకుండా వాహనం నడపడం వలన పలువురు విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు అని ప్రతి ఒక్కరు ముందస్తు జాగ్రత్తగా హెల్మెట్ వినియోగించాలని వాహనదారులని కోరారు. ఈ కార్యక్రమం లో టీటీడీ బోర్డు మెంబెర్ వైద్యం శాంతరామ్ తదితరులు పాల్గొన్నారు.

లక్కీ వైన్ షాపులో దొంగతనం

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం లక్కనపల్లి పంచాయతీ కేంద్రంలోని బ్రాందీ షాపులో బుధవారం రాత్రి దొంగతనం జరిగినది,పదివేల నగదు 20వేల బ్రాందీ బాటిల్లను ముష్కరులు తస్కరించారని షాపు మేనేజర్ తెలియజేశారు. కేసులకొద్దీ మద్యం ఉండగా క్వాలిటీ ఫుల్ బాటిల్ ని వదిలేసి చీప్ లిక్కర్లు మాత్రం దొంగిలించినట్లు తెలిసింది. ఇది చుట్టుపక్కల వారి పనే అని వైన్స్ యజమానులు తెలియజేస్తున్నారు. సీసీ కెమెరాల వైర్లను తొలగించి ఆ కెమెరాలను కూడా దొంగలించుకుని ఉన్నట్లు విశ్వనియ వర్గాల ద్వారా తెలుస్తున్నది.దీనిపై మండల సబ్ ఇన్స్పెక్టర్ చందన ప్రియ దర్యాప్తు చేస్తున్నారు.దొంగలను తప్పకుండా పట్టుకుంటామని, క్లూస్ టీం సహాయం కూడా తీసుకొంటున్నట్లు ఆమె తెలియజేశారు.

గంజాయి విక్రేతలు అరెస్ట్

నలుగురి వద్ద నుండి రూ.65 వేల విలువైన గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి రూరల్ మండలం పరిధిలో గంజాయి విక్రయాలపై పోలీసులు దాడులు నిర్వహించి నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో రేణిగుంట-చంద్రగిరి బైపాస్ రోడ్డులోని దామినేడు ఇందిరమ్మ ఇండ్ల వద్ద కొంతమంది గంజాయి అమ్ముతున్నారని అందిన విశ్వసనీయ సమాచారంతో ఎస్పీ సుబ్బరాయుడు, డీఎస్పీ ప్రసాద్, ఆదేశాల మేరకు సీఐ బి.సునీల్ కుమార్, ఎస్ఐ సాయినాథ్ చౌదరి సిబ్బంది అమర, షఫీ, ప్రవీణ్‌తో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి సుమారు రూ.65 విలువైన 3.250 కిలోల బరువు గల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయినవారిలో తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు చెందిన టి.హేమంత్ కుమార్, ఎం.మహేష్, హైదరాబాద్‌కు చెందిన గౌరీనాథ్ అలియాస్ సంజయ్, ఒడిశాకు చెందిన బలరాం పహానా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు

సంబంధించి కేసు నమోదు చేసి నలుగురు నిందితులను గురువారం న్యాయమూర్తి ముందు హాజరు పరచి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సునీల్ కుమార్ వెల్లడించారు. మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.

పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం పూతల పట్టు మండలంలో గురువారం రాబడిన సమాచారం మేరకు తలుపుల వడ్డీపల్లి గ్రామ సమీపంలో గల గుట్టపై పేకాట ఆడుతున్నటువంటి వ్యక్తుల పైన రైడ్ చేయడం జరిగినది ఇందులో ఇద్దరు వ్యక్తులు మొగులయ్య, బంగారుపాలెం బాబు, పీలేరు అను వ్యక్తులను పై సమాచారం మేరకు పూతలపట్టు పోలీసు స్టేషన్ సిఐ గోపి వారి సిబ్బంది వారి పటుకోవడం జరిగినది. వారి యొక్క నేర అంగీకార వాంగ్మూలం మేరకు ఇంకా 6 మంది వ్యక్తులు ఈ పేకాటలో ఉన్నట్లు గుర్తించి వారి పైన కూడా ఎపి గమిగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగినది. ఈ యొక్క సమాచారం ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేసిన వ్యక్తుల పైన చట్టపరమైన కఠిన చర్యలు పోలీసులు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది పరందామనాయుడు, రాజేంద్ర నాయుడు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వక కలిసిన మల్లికార్జున

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: స్టైల్ ఎకో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పి. మల్లికార్జున, నెల్లూరు ఎమ్మెల్యే జిడి డాక్టర్ థామస్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, కంపెనీ కార్యకలాపాలు మరియు దాని మహిళా పరిశు భ్రత ఉత్పత్తుల గురించి వివరించారు. ఈ సంభాషణ సందర్భంగా, మల్లికార్జున రుతుక్రమ పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను మరియు సరసమైన మరియు నాణ్యమైన శానిటరీ న్యాప్‌కిన్‌లను ప్రోత్సహిం చడంలో కంపెనీ చొరవలను వివరించారు. డాక్టర్ థామస్ ఎండీ వివరణాత్మక వివరణను అభినందించారు. మహిళల ఆరోగ్యం మరియు పరిశుభ్రతను మెరుగుపరచడానికి స్టైల్ ఎకో ఇండస్ట్రీస్ చేసిన ప్రయత్నాలను ప్రశంసించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలను తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తిమ్మినాయుడు పాళ్యం లోని మన తెలుగు తల్లి వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పిసిసి అధ్యక్షురాలికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధాశ్రమంలోని వారికి పండ్లు, బిస్కెట్లతో పాటు మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల రెడ్డి తన తండ్రి ఆశయ సాధన కోసం అవిరాల కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నారని అన్నారు ఒక మహిళగా పిసిసి అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల రెడ్డి నిబద్ధతతో, దృఢ నిశ్చయంతో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి చేస్తున్న కృషికి ఆ దేవదేవుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తమకం వెంకట నరసింహులు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల రెడ్డి ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తున్నారని కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేస్తున్నారని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం ఆమె చేస్తున్న పోరాటానికి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజా వ్యతిరేక విధానాలపై ఆమె చేస్తున్న పోరాటం విజయవంతం కావాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు స్వరూప్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పర్వతాల శ్రీనివాస గౌడ్, ఎస్టి విభాగం రాష్ట్ర కన్వీనర్ బోయన నరేంద్రబాబు, కార్మిక విభాగం తిరుపతి చైర్మన్ దాసరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధుల సైతం వైఎస్ షర్మిల రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ముక్కంటి ఆలయానికి బ్యాటరీ వాహనం విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి కెనరా బ్యాంకు జనరల్ మేనేజరు పాండురంగ మితంతయ రూ. 5.30 లక్షలు విలువ చేసే ఎనిమిది సీట్ల కెపాసిటీ గల బ్యాటరీ వాహనం గురువారం విరాళంగా అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయిప్రసాద్ ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి... స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో డివిజనల్ మేనేజరు వి.రామమోహన్, సువర్ణ కృష్ణ, శ్రీకాళహస్తి కెనరా బ్యాంకు బ్రాంచ్ సీనియర్ మేనేజరు ఎం. త్రివేణి, మేనేజర్ శ్రీనివాస్, డీఈ శ్రీనివాసరెడ్డి, ప్రోటోకాల్ ఏఈవో మోహన్ పాల్గొన్నారు.

కోటి సంతకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్న జగన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కోటి సంతకాల సేకరణ అంటూ మాజీ సీఎం జగన్రెడ్డి ఊహాలోకంలో విహరిస్తున్నారని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేర్ధరావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ వైద్యకళాశాలలు ప్రైవేటు పరం చేశారని వైసీపీ మూకలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. పీపీపీ విధానంలో చేపట్టినా కూడా అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయని తెలిపారు. మాజీ సీఎం కోటి సంతకాల మోజుతో రాష్ట్రంలో ప్రజలను గందరగోళానికి గురిచేయాలని చూస్తున్నారన్నారు. పీపీపీ విధానమే మేలని ఇటీవల పార్లమెంటరీ కమిటీ కూడా ఒక నివేదిక ఇచ్చిందని అందులో తిరుపతి ఎంపీ గురుమూర్తికూడా ఉన్నారన్నారు పీపీపీ విధానాన్ని ఢిల్లీలో ఒప్పుకుని రాష్ట్రంలో వద్దని చెబుతున్నారన్నారు. సంతకాల సేకరణ పేరుతోఎవరిని మోసం చేయాలని చూస్తునానారు. ప్రజలు వైసీపీ మోస పూరితమాటలను నమ్మరన్నారు. టీడీపీ నాయకులు బీమాల భాస్కర్, డీవీ నారాయణ, వజ్రం కిషోర్, చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-కోట: భూసార పరీక్షల ద్వారా ఎరువులు వాడకంతో అధిక దిగుబడులు సాధించుకోవచ్చని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మీ పేర్కొన్నారు.కోట మండలం గూడలి రైతు సేవా కేంద్రంలో గురువారం భూసార పరీక్షలద్వారా కలిగే ప్రయోజనాలను గురించి రైతులకు వివరించారు.ప్రతి రైతు భూసార పరీక్షలు నిర్వహించుకొని తద్వార అవసరమైన మేరకు ఎరువులు వాడుకొని అధిక ఖర్చును తగ్గించుకోవచ్చని అలాగే భూసారాన్ని, వాతావరణ కాలుష్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. అనంతరం భూసార పరీక్షల ఫలితాల కార్డులను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుచేంద్రప్రసాద్, జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వ్యవసాయ అధికారులు, టిడిపి నాయకులు వెంకటల కృష్ణారెడ్డి, రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

'పల్స్ పోలియో'ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా గురువారం వరదయ్య పాళ్యెం నందు మండల వైద్యాధికారి వరదయ్య పాళ్యెం, మండల అభివృద్ధి అధికారి వరదయ్య పాళ్యెం సమీక్షలో వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, అంశాలు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ మండలంలోని 0-5 సంవత్సరాల పిల్లలకు (3047) 28 బూతుల్లో పోలియో చుక్కలు వెయ్యాలని తెలియజేశారు. మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ కార్యక్రమం జయప్రదం చేయుటకు ముందస్తు ఏర్పాటు (టామ్ టామ్ శానిటేషన్ (డ్రింక్ వాటర్ బోత్ లెవెల్) చేయాలి అని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో 100 శాతం సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికాలు డాక్టర్ ద్వైత, విజయమ్మ ఎంపీడీవో బసిరెడ్డి ఎంపీడీవో మరియు ఎస్ కృష్ణమరాజు సిహెచ్ఓ మరియు శిల్ప పాల్గొన్నారు.

మఠం భూముల్లో ఆక్రమణలు అరికట్టాలి

నిరుపేదలకు న్యాయం చేయాలని తిరుపతి ఆర్డీఓ కార్యాలయం ముందు బాధితుల ఆందోళన

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: హథీరా బావాజీ మఠం భూముల్లో అక్రమంగా చొరబడి కట్టడాలు నిర్మిస్తున్న ఆక్రమణదారులను వెంటనే తరిమివేయాలని, తాము కష్టపడి సంపాదించిన డబ్బులతో కొనుగోలు చేసిన భూములను కాపాడాలని కోరుతూ బాధితులు గురువారం తిరుపతి ఆర్డీఓ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. పోలీసులు ఆక్రమణదారులకు అండగా నిలబడటం దుర్మార్గమని, నిరుపేదల పక్షాన నిలవాల్సిన పోలీసులు ఈ విధంగా వ్యవహరించడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీ పరిధిలోని అవిలాల గ్రామ రెవెన్యూ లెక్కల ప్రకారం సర్వే నంబర్ 13లో ఉన్న 1.09 ఎకరాల మఠం భూమిని అదే గ్రామానికి చెందిన 32 కుటుంబాల రజకులు డబ్బులు చెల్లించి కొనుగోలు చేశారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఈ కుటుంబాలు తమ సొంత ఇల్లు నిర్మించాలనే ఆశతో స్థలాలు కొనుగోలు చేయగా, ఆక్రమణదారులు ఆ భూములపై అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని బాధితులు ఆరోపించారు. అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరితే పోలీసులు తమపైనే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని, ఆక్రమణదారుల పక్షాన నిలబడుతున్నారని బాధితులు తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో ఇలాంటి ప్రయత్నాలను అధికారులు అడ్డుకుని తమకు న్యాయం చేశారని, ప్రస్తుతం నిరుపేదల భూములకు రక్షణ లేకుండా పోయిందని

ఆవేదన వ్యక్తం చేశారు.బాధితులకు అండగా సీపీఎం ఆందోళనకు సీపీఎం నేతలు మద్దతు ప్రకటించారు.మఠం భూముల్లో జరుగుతున్న ఆక్రమణలను వెంటనే అరికట్టాలని, నిరుపేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. మఠం అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీసు శాఖ తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. రామసుబ్బారెడ్డిపై కేసు నమోదు చేయాలి మఠం భూములను అక్రమంగా అమ్ముతున్న భూ ఆక్రమణదారుడు రామసుబ్బారెడ్డిపై భూ ఆక్రమణ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని బాధిత మహిళలు డిమాండ్ చేశారు. కడప జిల్లా నుంచి వచ్చిన వ్యక్తులు మఠం భూముల్లో మద్యం సేవించి గొడవలు సృష్టిస్తున్నా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఆందోళన అనంతరం బాధితులు ఆర్డీఓ రామ్మోహన్‌ను కలిసి వినతిపత్రం అందజేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు వేణు, సుబ్రమణ్యంతో పాటు బాధిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ ప్రియాంక

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ ప్రియాంక పల్స్ పోలియో బూత్ మెంబెర్స్ కు మీ ఏరియా లోని 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె తెలిపారు. పూతలపట్టు మండల ఆరోగ్య కేంద్రం పరిధిలో 3389 మంది పిల్లలు ఉన్నారని 24 పల్స్ పోలియో బూత్ లు రెండు రోట్ లు ఒక మొబైల్ లు ట్రాన్సిస్ట్ ఒక మొబైల్ ఉంటుంది అని ఆమె తెలియజేశారు. 21న తప్పి పోయిన పిల్లలను గుర్తించి ప్రతి ఇల్లు ఇల్లు తిరిగి పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, డివై ఎంపీడీఓ డాక్టర్ వినయ్, యంపివెస్ఈఓ నరసింహప్రసాద్, వెస్ ఎస్ నూర్జాహన్ పోలియో బూత్ మెంబెర్స్ పాల్గొన్నారు.

కాణిపాకం గ్రామ పంచాయతీలలో ఇతర పంచాయతీల విలీనానికి తిరస్కరణ

విశాలాంధ్ర-పూతలపట్టు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 542 ప్రకారం పంచాయతీల విలీన ప్రక్రియకు కాణిపాక పంచాయతీ స్పష్టమైన నిర్ణయం తీసుకుంది. కాణిపాకం పంచాయతీలో కొత్తగా ఏ గ్రామ పంచాయతీని విలీనం చేయడానికి అంగీకారం లేదని గ్రామ సభ లో ప్రజల ఆమోదం ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాణిపాకం ఎంపిటిసి లీలజ సుధీర్, పంచాయతీ సెక్రటరీ ఆర్ ప్రమీల, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామ సభ తీర్మానం ప్రకారం కాణిపాకం పంచాయతీలోకి ఇతర పంచాయతీల విలీనాన్ని తిరస్కరిస్తున్నట్లు స్పష్టంగా వెల్లడించారు. అయితే, కాణిపాకం నుంచి అరుణా నగర్ ప్రాంతంలో నివాసముంటున్న ఆ గ్రామాన్ని మాత్రమే కాణిపాకం పంచాయతీలో విలీనం చేసుకోవడానికి అంగీకారం తెలుపుతూ ప్రత్యేకంగా తీర్మానం చేశారు. ఈ గ్రామ సభ తీర్మానాన్ని తక్షణమే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి, పై అధికారులకు పంపించాలని గ్రామ పెద్దలు, ప్రజలు పంచాయతీ సెక్రటరీని కోరారు.

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలను కాపాడుకోండి

పూతలపట్టు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోపి

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించచాలని పూతలపట్టు సీఐ గోపి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఎస్పీ తూసార్ దూడి ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో తలకు గాయాలు కావడం వల్లే అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ గురువారం నుండి రెండు వారాల వరకు దీనిపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన మీడియాకు వివరించారు.

టీడీపీ శిక్షణా తరగతుల్లో శ్రీకాళహస్తి నేతలు



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మంగళగిరి తెలుగుదేశం కేంద్ర పార్టీ కార్యాలయంలో గురువారం ప్రారంభమైన శిక్షణా తరగతుల్లో శ్రీకాళహస్తి పట్టణ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ నియోజకవర్గాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు ఈ తరగతులు జరుగనున్నాయి. ఈ శిక్షణ తరగతుల్లో పార్టీ భావజాలం, చరిత్ర గురించి గుంటూరు మాజీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామరాజు, కేస్ స్టడీస్ గురించి మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు వక్తలుగా వ్యవహరించారు.

సీఎం చంద్రబాబుకు ప్రతిష్టాత్మక అవార్డు

- ఎమ్మెల్యే బొజ్జల హర్షం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ప్రతిష్టాత్మకమైన 'ఎకనామిక్ టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025' పురస్కారానికి ఎంపిక కావడం పట్ల శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి, ఆర్థిక సంస్కరణలకు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అంతర్జాతీయ స్థాయి అవార్డు లభించిందని ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబుకు ఈ పురస్కారం దక్కడం రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు. ఎకనామిక్ టైమ్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ ఈ అవార్డును ప్రకటించడం ద్వారా ఏపీలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని మరోసారి రుజువైందని విశ్లేషకులు భావిస్తున్నట్లు తెలిపారు. పాలనలో సంస్కరణలు, వేగం, విశ్వాసం అనే మూడు సూత్రాలపై ఆయన చూపిన నిబద్ధతకే ఈ అవార్డు వచ్చిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి, పెట్టుబుల ఆకర్షణకు, సంస్కరణాత్మక పాలనకు చంద్రబాబు నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోం దని తెలిపారు. విజన్ 2047కు అనుగుణంగా స్నేహపూర్వక వ్యాపార అనుకూల విధానాల,స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, భారీ ఇన్సెంటివ్ తదితర పారిశ్రామిక సంస్కరణలతో ఈ అవార్డు దక్కిందని చెప్పారు. చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ అమలు చంద్రబాబుకే సాధ్యమని కొనియాడారు. చంద్రబాబు సమర్థతతోనే 18 నెలల కాలంలో ఏపీకి రూ.25లక్షల కోట్ల పెట్టుబడుతు వచ్చాయని తెలిపారు. ఏపీ రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు తో పాటు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు.

చంద్రబాబుకు అవార్డు రావడం హర్షణీయం

వాడపల్లి జయచంద్రనాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు రావడం హర్షణీయమని తొట్టంబేడు వ్యయసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాడపల్లి జయచంద్రనాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వినూత్న విధానాలతో ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులను ఆకర్షించడంలో చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఏపీ సాధిస్తున్న గణనీయమైన ఆర్థిక అభివృద్ధికి ఈ అవార్డు ప్రతీక అన్నారు. వ్యాపార అనుకూల విధానాల్లో భాగంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు బదులు ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దేశానికే ఆదర్శప్రాయమని జయచంద్రానాయుడు అభిప్రాయపడ్డారు. సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం భవిష్యత్తులో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని జయచంద్ర నాయుడు ఆశాభావం వ్యక్తంచేశారు.

ముక్కంటి అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి వైజాగ్‌కు చెందిన రాజారామ్ దంపతులు గురువారం రూ.99వేలు విరాళంగా అందజేవారు. ఆలయ ఏఈవో మోహన్ ఈ విరాళం స్వీకరిచారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి, అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఆర్వో రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని న్యాయస్థానం తప్పుడు కేసుగా అభివర్ణిస్తూ కొట్టు వేసిన సందర్భంగా శ్రీకాళహస్తిలో గురువారం ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి తలపా దామోదరంరెడ్డి ఆధ్వర్యంలో ఈ సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ... భారతదేశంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాలు గొంతునొక్కడవమే పనిగా పాలకపక్షం వ్యవహరించడం సమంజసం కాదన్నారు. నేడు సత్యమే గెలిచిందని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల మద్దతుతో అధికారం చేపడుతుందన్నారు. దేశ రాజకీయాల్లో మచ్చలేని కుటుంబం గాంధీల కుటుంబమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, మునికృష్ణయ్య, నాగరాజు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

మరోవారంరోజులు పాటు ఓటర్ల జాబితాలో మార్పులు చేసుకోవచ్చు

రాజకీయ ప్రతినిధుల సమావేశంలో తహసిల్దార్ రాజశేఖర్

విశాలాంధ్ర-సత్యవేడు: మరో వారం రోజులుపాటు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు, కొత్త ఓటర్లు నమోదు వంటివి చేసుకోవచ్చని తిరుపతి జిల్లా సత్యవేడు తహసిల్దార్ రాజశేఖర్ చెప్పారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఓటర్ల జాబితాపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దారు రాజశేఖర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసు పూర్తయిన వారిని ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. ఫారం 6 దరఖాస్తు పూరించి కొత్త ఓటర్లను నమోదు చేయించాలన్నారు. అలాగే ఫారం 7 దరఖాస్తు ద్వారా మృతి చెందిన వారు, వివాహం అయిన తర్వాత ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారిని గుర్తిస్తే తొలగిస్తామన్నారు. దీంతోపాటు ఫారం 8 ద్వారా ఓటర్లు జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే వాటిని మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ 2025 మ్యాపింగ్ జరుగుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే 2002 నుంచి 2025 వరకు ఓటర్ల జాబిత మ్యాపింగ్ చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం నియోజకవర్గంలో ఏడు మండలాలకు సంబంధించి 46 శాతం మ్యాపింగ్ పూర్తయినట్టు ఆయన వివరించారు. ఓటర్ల జాబితాలోనే ఓటర్ల పిల్లల్ని కూడా మ్యాపింగ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు దిలీప్, దయ, వీఆర్వో జగదీష్, కంప్యూటర్ డేటా ఏంటి ఆపరేటర్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

21న పోలియో చుక్కల కార్యక్రమం

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: ఈనెల 21వ తేదీ ఆదివారం నాడు పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గురు ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పోలియో చుక్కలు అందించబడ్డాయని, మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 4529 మందికి పోలియో చుక్కలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు ఈ పోలియో చుక్కలు వేస్తారని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆదివారం వేసుకోకుండా తప్పిన పిల్లలకు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు అందిస్తామని అప్పటికి మిగిలిన పిల్లలకు ఏఎన్ఎంల ద్వారా వేయిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జయప్రదం చేసేందుకు మండల అభివృద్ధి అధికారి, మండల తహసిల్దార్ మరియు పోలీసుల సహకారాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, సిహెచ్ఓ కృష్ణయ్య, సూపర్వైజర్ భగవతి తదితరులు పాల్గొన్నారు.

కుప్పాన్ని ఆదర్శంగా నిలపడమే ముఖ్యమంత్రి లక్ష్యం: ఎంఎల్సీ కంచర్ల



విశాలాంధ్ర-రామకుప్పం: రాష్ట్రంలోనే కుప్పాన్ని ప్రత్యేక స్థానంలో నిలపడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని ఎంఎల్సీ, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కెంచనబల్ల పంచాయతీ కి చెందిన బాలవోబన పల్లి గ్రామంలో సుమారు 14 లక్షల నిధుల వ్యయంతో నూతనంగా సిమెంటు రోడ్డు నిర్మించేందుకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా రోడ్డు పనులను శరవేగంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామన వారు తెలిపారు. కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, మాజీ సర్పంచులు శ్రీనివాసులు రెడ్డి, రామ్మూర్తి, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఐటీడిపి మండల అధ్యక్షుడు సురేష్ మైనారిటీ నాయకులు ఆదిల్ బాషా, చాంద్ బాషా, నిసార్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-కేవీబీపురం: బాల్యవివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు కల్పలత రాజేశ్వరి తెలిపారు. సిడిపిఓ సౌభాగ్యమ్మ ఆదేశాల మేరకు కెవిబిపురం మండల కేంద్రంలో బాల్యవివాహాల నిర్మూలన పై అంగన్వాడి సిబ్బంది తో కలిసి సూపర్వైజర్లు గురువారం ర్యాలీ నిర్వహించారు. ప్రతి అంగన్వాడీ సిబ్బంది వారి వారి పనిచేసే ప్రాంతాల్లో బాల్య వివాహం జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పిల్లల ఎదుగుదలకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలను సైతం సమావేశంలో సూపర్వైజర్లు వివరించారు.

నేదురుమల్లి ఆధ్వర్యంలో జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వెంకటగిరి: వైయస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఈనెల 21వ తేది ఉదయం 9 గంటలకు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటగిరి లోని భవన్ నందు భారీ రక్తదాన శిబిరం మరియు జన్మదిన వేడుకలు నిర్వహించబడును. జన్మదిన వేడుకలకు వెంకటగిరి నియోజకవర్గం పరిధిలోని 7 మండలాల నాయకులు, కన్వీనర్లు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు, వార్డ్ మెంబర్స్, సర్పంచులు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వెంకటగిరిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు.

సీఐ వెంకట రమణ కోచింగ్‌తో 12 మంది కానిస్టేబుళ్లు ఎంపిక

విశాలాంధ్ర-గూడూరు: తురక కాంతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సి.ఐ వెంకటరమణ (గబ్బర్ సింగ్) 100 మంది పైగా నిరుపేదలైన విద్యార్ధిని విద్యార్థులకు నెల్లూరు లో ఉచిత కోచింగ్ ఇవ్వడం జరిగింది. ఆ కోచింగ్ తీసుకున్న వారిలో 12 మంది కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. వీరిలో ఐదుగురు మహిళలు ఉన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మీటింగ్‌లో సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. అంతేకాకుండా సి.ఆర్.పి.ఎఫ్, సి.ఐ.ఎస్.ఎఫ్ డిపార్ట్మెంట్, గ్రూప్.డి ఎంపిక అవడం జరిగింది. వీళ్ళందరూ కలిసి గూడూరు ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజ్ లో ప్రస్తుతం పల్నాడు జిల్లా మాచర్ల టౌన్ సిఐగా విధులు నిర్వహిస్తున్న వెంకటరమణ (అలియాస్ గబ్బర్ సింగ్) సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి సన్మాన గ్రహీత సీఐ వెంకటరమణ మాట్లాడుతూ కటిక పేదరికం అనుభవించి పేదరికంలో కూడా ఎస్సై ఉద్యోగంలో కలిసి సాధించి నా మాదిరిగా పేదరికంలో ఉన్న పేద విద్యార్థులకు నా వంతు ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి కొంతమందికి ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేశాను ఇందులో భాగంగా ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ వంకి పెంచలయ్య తనవంతు సహకారంగా నెల్లూరులో ఉన్న తన ఇంజనీరింగ్ కాలేజీని ఉచితంగా నా మీద నమ్మకంతో నాకు అప్పచెప్పినందుకు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా నాపై అధికారులు నాతోటి సహచరులు, మిత్రులు శ్రేయోభిలాషులు అన్ని శాఖ అధికారులు తమ వంతు సహకారాలు అందించారు. వారికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు.

ఆర్ అండ్ బి శాఖ అధికారులపై క్రమశిక్షణ చర్యలు

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు జిల్లాలో రోడ్డు పనులలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతంలో జిల్లాలో పుంగనూరు పులిచెర్ల చిన్న గొట్టికల్లు రహదారి తోసహా పలు రోడ్ల నిర్మాణాల్లో అక్రమాలు చోటు చేసుకున్నట్లు విజిలెన్స్ విభాగం ప్రభుత్వానికి నివేదించింది. దీంతో అప్పట్లో ఈ రోడ్ల నిర్మాణాన్ని పర్యవేక్షించిన జిల్లాలోని రోడ్లు భవనాల శాఖ అధికారులు సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

తహసీల్దారు నియామకం ఎపుడో..?

పేరుకు పోతున్న సమస్యలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తికి రెగ్యులర్ తహసీల్దారు లేకపోవడంతో సమస్యలు పేరుకు పోతున్నాయి. ఇన్ ఛార్జిగా డిప్యూటీ తహసీల్దారు అనిల్ కులము, నివాసము, ఆదాయ, ధృవీకరణ పత్రాల మంజూరు వరకే పరిమితం కావాల్సి వస్తోంది. ఇతర నిర్ణయాలు తీసుకోవడానికి ఆయన అధికారం ఇవ్వలేదు. శ్రీకాళహస్తి తహసీల్దారుగా పని చేస్తున్న జనార్ధన రాజును ఇటీవల తిరుపతికి బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఆ తరువాత ఇక్కడ రెగ్యులర్ తహసీల్దారును నియమించ డానికి అధికారులు చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో ఉన్న అతి పెద్ద మండలాల్లో శ్రీకాళహస్తి ఒకటి. ఈ మండలంలో 46 పంచాయి తీలు ఉన్నాయి. ఈ మండలం తిరుపతికి దగ్గరగా ఉండటం... జాతీయ రహదారులు ఉండటంతో ఇక్కడ నిత్యం భూ సమ స్యలు అధికంగా ఉంటాయి. ఇక గ్రామీణ ప్రాంతా లతో పాటు... శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో రెవిన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయి. భూము లకు సంబంధించి వివిధ కేసులు కోర్టుల్లో నడుస్తు న్నాయి. వివిధ రకాల ధృవీకరణ పత్రాల కోసం నిత్యం పెద్ద సంఖ్య లో తహసీల్దారు కార్యాలయానికి వస్తుంటారు. ఇక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రతి వారం పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వస్తుంటాయి. మ్యుటేషన్‌కు సంబంధిం చి, పిజిఆర్ఎస్, కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చే స్పందన వినతులు, ప్రజా దర్బార్ నుండి వచ్చే సమస్యలు పెద్ద సంఖ్యలో పైళ్లు పెండింగ్ లో ఉన్నాయి. ఇంత కీలకమైన శ్రీకాళహస్తి మండలానికి రెగ్యులర్ తహసీల్దారు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. కలెక్టరు డాక్టర్ వెంకటేశ్వర్, శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని ఈ మండలానికి రెగ్యులర్ తహసీ ల్దారు నియమించ డానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ధ్యానం ఆరోగ్య పరిరక్షణలో కీలకం

విశాలాంధ్ర-పుత్తూరు: శారీరక, మానసిక ఆరోగ్యాల పరిరక్షణలో ధ్యానం (మెడిటేషన్) ప్రముఖ పాత్ర వహిస్తుందని విజయలక్ష్మి తెలిపారు. డిసెంబర్ 21వ తేదీ ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళాశాల శాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో గురువారం ధ్యాన అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధి విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా విచ్చేసి కళాశాల అధ్యాపకులకు విద్యార్థిని విద్యార్థులకు ధ్యానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.. ధ్యానం వల్ల విద్యార్థులకు శాంతి, సహనం, మానసిక ప్రశాంతత కలుగుతాయని, ప్రతిరోజు విద్యార్థులు కనీసం ఇరవై నిమిషాలు పాటు ధ్యానం చేయాలని ప్రిన్సిపాల్ బి.చంద్రమౌళి కోరారు. అనంతరం విజయలక్ష్మి మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ మరొక ప్రతినిధి సాయికిరణ్ విద్యార్థుల చేత, అధ్యాపకుల చేత ధ్యానం అభ్యాసం చేయించారు. అతిథులను కళాశాల ప్రిన్సిపాల్ శాలువాతో సన్మానిం చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య, డాక్టర్ మన్యం నరసింహులు, డాక్టర్ పి. సుజన, డాక్టర్ పి.హరిబాబు, డాక్టర్ మురళీమోహన్ రెడ్డి, డాక్టర్ ఏ.దేవకి, డాక్టర్ ఆర్.బి.వాణిశ్రీ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కస్తూరి భాస్కర్ కుటుంబానికి ఎంపీపీ పరామర్శ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని దివిపాలెం గ్రామంలో వైఎస్ఆర్సిపి కార్యకర్త కస్తూరి భాస్కర్ తల్లి కస్తూరి కృష్ణమ్మ స్వర్గస్తులైనారు. ఈవిషయం తెలుసుకున్న గూడూరు ఎంపీపీ బూదూరు గురవయ్య విషాదంలో ఉన్న కస్తూరి భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు విద్యాసాగర్, ప్రభాకర్ రాజు, కొట్టు అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యం - జీవనోపాధి మధ్య సమతుల్య ప్రయత్నం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణం కార్వేటినగరం రోడ్‌లో డ్రైనేజీ కాలువల శుభ్రపరిచే పనులు చేపట్టాలని గురువారం మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. చిన్నపాటి వర్షానికే మురుగునీరు రోడ్లపైకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుండటంతో, ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ఈ చర్యలు అవసరమని మున్సిపాలిటీ అధికారులు పేర్కొన్నారు. డ్రైనేజీ ప్రవాహానికి ఆటంకంగా మారిన ఆక్రమణలు, అడ్డంకులను తొలగించి నీరు నిర్బంధం లేకుండా ప్రవహించేలా చేయడమే లక్ష్యంగా మున్సిపాలిటీ సిబ్బంది శుభ్రపరిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో కాలువలపై ఉన్న నిర్మాణాలను తొలగించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అయితే, వ్యాపారులు తమ సమస్యలను మానవీయ కోణంలో అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నారు. గతంలో, సుమారు రెండు సంవత్సరాల క్రితం ఇదే డ్రైనేజీ కాలువను శుభ్రపరిచే సమయంలో వ్యాపార దుకాణాల ముందు ఉన్న బండలను మున్సిపాలిటీ అధికారులు స్వయంగా ఏర్పాటు చేశారని, ఇప్పుడు వాటిని తొలగించి మళ్లీ ఏర్పాటు చేయడం తమకు ఆర్థికంగా, జీవనోపాధి పరంగా తీవ్ర ఇబ్బందులకు దారితీస్తుందని వారు కమిషనర్‌కు తెలియజేశారు. ప్రజా ప్రయోజనం, పట్టణ పరిశుభ్రత, ఆరోగ్య భద్రత మున్సిపాలిటీ బాధ్యతగా ఉండగా, అదే సమయంలో చిన్న వ్యాపారుల జీవనాధారాన్ని కాపాడాల్సిన సామాజిక బాధ్యత కూడా ఉందని అధికారులు భావిస్తున్నారు. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తూ, వ్యాపారుల సమస్యలకు మానవీయ దృక్పథంతో పరిష్కారం దొరుకుతుందా. మున్సిపాలిటీ అధికారులు తీసుకునే తుది నిర్ణయంపై అందరి దృష్టి నిలిచింది.

మాన్‌సన్ హౌస్ వాటర్ బాటిల్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కార్వేటినగరం: తూర్పు వీధిలో ఏర్పాటుచేసిన మాన్ సన్ హౌస్ వాటర్ బాటిల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్ గురువారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ప్రభుత్వ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అందించారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం డీలర్ లోకనాథం తిరుపతి చిత్తూరు జిల్లా డిస్ట్రిబ్యూటర్ నరసింహనాయుడు నెల్లూరు అన్నమయ్య మదనపల్లి జిల్లా డిస్ట్రిబ్యూటర్ ప్రసాద్ మండల పార్టీ అధ్యక్షుడు చంగల్రాయ యాదవ్, సాఫ్ట్వేర్ బాలు, మురళి కృష్ణ, వెదురుకుప్పం పిసిసిఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, పుల్లూరు బాబు, ఎస్ఆర్ పురం మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్, ప్రసాద్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మండలం పరమేశ్వరమంగళం గ్రామం మరియు హరిజనవాడ శ్మశాన వాటికకు వెళ్లే దారి సమస్యను గ్రామ ప్రజలు నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన నగరి ఎమ్మెల్యే సంబంధిత పై అధికారులకు ఆదేశాలు జారీ చేసి, పంచాయతీ నిధుల మంజూరుకు చర్యలు చేపట్టారు. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య ఆధ్వర్యంలో పుత్తూరు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పరమేశ్వరమంగళం పంచాయతీ నిధులు రూ. 1.5 లక్షలతో శ్మశాన వాటిక దారికి గ్రావెల్ మట్టితో రోడ్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ రోడ్డు అభివృద్ధి కార్యక్రమం గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ పార్టీ అధ్యక్షులు అరవ బాలాజీ, ప్రధాన కార్యదర్శి హేమంత్ కుమార్, మాజీ సర్పంచ్ జయకర్, సింగిల్ విండో డైరెక్టర్ సుధాకర్ నాయుడు, హిందుమతి, కృష్ణయ్య, భాస్కర్ నాయుడు, గణేష్, శ్రీధర్ నాయుడు, మునిరత్నం మనోహర్, రవి నాయుడు, సుబ్రమణ్యం, నరసింహులు, మూర్తి, జమున, పునీత, శ్రీనివాసులు, కల, టి.రవి, యం.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

- ఎమ్మెల్సీ కంచర్ల

విశాలాంధ్ర-రామకుప్పం: అధికారుల సమన్వయంతోనే మండల ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు పరిష్కారానికి ఆస్కారం ఉందని ఎంఎల్సీ, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ మరియు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ని మేజర్ గ్రామ పంచాయతీ లోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీపీ సులోచన గుర్రప్ప అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం లో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరిచేందుకు అధికారుల సమన్వయంతో ప్రజా ప్రతినిధులు, నాయకులు పని చేయాలని సమస్య అవలీలగా పరిష్కారం కాగలవని అదేవిధంగా కుప్పం నియోజకవర్గ పరిధిలో పరిశ్రమల ఏర్పాటుతో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా యువతకు సుమారు 22 వేల ఉద్యోగావకాశాలను సృష్టించడం జరిగిందని పీ4 కింద బంగారు కుటుంబాలుగా మండల పరిధిలోని సుమారు 1764 పేద కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని త్వరలోనే మినీ ఏయిర్ పోర్టు శంకుస్థాపన అయిన వెంటనే నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, మాజీ సర్పంచ్ సీతాపతి, మరియు తహసీల్దార్ కౌలేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మీకాంత్, ఎంపీటీసీలు సర్పంచులు మరియు తెలుగుదేశం పార్టీ ఐటీడీపి మండల అధ్యక్షుడు సురేష్, మండల మైనారిటీ అధ్యక్షుడు ఆదిల్ బాషా, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: ఆదవరం అటవీ పరిధిలో ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లరును టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి ఒక ద్విచక్రవాహనాన్ని సీజ్ చేశారు. ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ మహేశ్వర నాయుడు టీమ్ స్థానిక ఎఫ్బీఓ దామోదరరావుతో కలిసి చెల్లూరు డ్యాం నుంచి బుధవారం రాత్రి నుంచి కూంబింగ్ చేపట్టారు. వీరు ఆదవరం అటవీ ప్రాంతంలోని తీర్థాలపాల కోన వద్దకు చేరుకోగా, అక్కడ కొంత మంది వ్యక్తులు గుమికూడి కనిపించారు. వారిని సమీపించి చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, వారు టాస్క్ ఫోర్సు పోలీసులను చూసి పారిపోసాగారు. అయితే పోలీసులు ఒకరిని పట్టుకోగలి గారు. అతనిని కర్నాటకకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆ పరిసరాల్లో వెతకగా ఆరు ఎర్రచందనం దుంగలు, ఆ వ్యక్తి ఉపయోగించిన ద్విచక్ర వాహనం కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకుని, పట్టుబడిన వ్యక్తితో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన వ్యక్తిని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఏసీఎఫ్ శ్రీనివాస్ విచారించారు. ఎస్ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లాటరీ టికెట్లు విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్టు

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో నిషేధిత లాటరీ టికెట్లను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న నలుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 25 వేల రూపాయలు నగదు, కొన్ని లాటరీ టికెట్లను స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూర్ టూ టౌన్ సిఐ నెట్టి కంటయ్య తెలిపారు. నగరంలోని జానకర పల్లెలో కేరళ లాటరీ ఆన్లైన్ టికెట్లు విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా కేరళ లాటరీఆన్లైన్ టికెట్లు విక్రయిస్తున్న చిత్తూర్ నగరానికి చెందిన నందకుమార్, సెందిల్ కుమరన్, అస్సర్, లతీఫ్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 25 వేల నగదు కొన్ని లాటరీ టికెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

రైతులకు అర్జీదారులకు సానుకూలంగా స్పందించాలి

విద్యుత్ ఎస్ఇ కృష్ణారెడ్డి

విశాలాంధ్ర- కార్వేటినగరం: రైతులకు విద్యుత్తు అర్జీదారులకు విద్యుత్ అధికారులు స్నేహభావంతో సమాధానం ఇవ్వాలని విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ అన్నారు. ఏపీ ఎస్పిడిసిఎల్ సీఎండి శివశంకర్ ఆదేశాల మేరకు కార్వేటి నగరంలోని హిందూ ముస్లిం కళ్యాణ మండపంలో సానుకూలం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో రైతులకు మెరుగైన విద్యుత్తు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యుత్ అధికారులు మీకు కేటాయించిన ప్రదేశాలలో ఉండి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా స్నేహభావంతో రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాల న్నారు. ఒకవేళ మీ వల్ల కాని సమస్యను మీ పై అధికారుల తో మాట్లాడి ఆ సమస్య పట్ల ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. అర్జీ దారులు ఇచ్చిన సమస్యలను కూడా సానుకూలంగా సమాధానం చెప్పాలన్నారు. ఇంటి బిల్లులు మోటార్ బిల్లులు కూడా సకాలంలో చెల్లించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ని జిఎం రెవెన్యూ మురళి, ఎస్పీ ఆపరేషన్ చిత్తూరు ఇస్మాయిల్ అహ్మద్ ఈఈ, కార్వేటి నగర్ డిఈఈ చంద్రబాబు, కార్వేటి ఏఈ ఏ ఈ రామ్మూర్తి, వెదురుకుప్పం రియాజ్ శ్రీరంగరాజపురం విజయ్ శేఖర్, లైన్మెన్లు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌ను కలిసిన ఎస్ఐ తేజస్విని

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం కు గురువారం రాష్ట్ర విప్ డాక్టర్ థామస్‌ను నూతన ముగా పదవి బాధ్యతలు చేపట్టిన కార్వేటి నగరం ఎస్ఐ తేజస్విని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు చంగల్రా యయాదవ్, రాష్ట్ర పొల్యూషన్ డైరెక్టర్ నాగేశ్వ రాజు తదితరులు ఉన్నారు.

అమ్మవారి ఆలయానికి క్యాష్ కౌంటింగ్ మిషన్ విరాళం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయానికి తిరుచానూరు కెనరా బ్యాంక్ ప్రతినిధులు గురువారం క్యాష్ కౌంటింగ్ మిషన్ ను విరాళంగా ఆలయంలో అందించారు. ఈ మేరకు క్యాష్ కౌంటింగ్ మిషన్ ను ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్ కు కెనరా బ్యాంక్ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ మునిచెంగల్ రాయలు, ఇతర అధికారులు కెనరా బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

తిరుచానూరులో ఘనంగా కేంద్ర మంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రణీత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రణీత్ ఫౌండేషన్ వ్యవస్థాప కులు, ఎడిఫై స్కూల్ డైరెక్టర్ ప్రణీత్ పెనుమాడు ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో రామ్మోహన నాయుడును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అదే విధంగా, మంత్రి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుచానూరు ఘంటసాల విగ్రహం కూడలి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 700 మంది పేదలకు అన్నసంతర్పణ చేశారు. ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడుతూ.. రామ్మోహన నాయుడుపై శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు ఆయన అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'ఎన్స్యూర్ స్యూర్ సక్సెస్' పై అవగాహన

విశాలాంధ్ర-చిట్టమూరు: కొత్తగుంట టిఎమ్ఆర్ పాఠశాలలో 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు మోటివేషన్ తరగతులు మ్యాక్స్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ జె ఎన్ రెడ్డి చే పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు "ఎన్స్యూర్ స్యూర్ సక్సెస్"మీ విజయం మీ చేతుల్లోనే "అను అంశంపై విద్యార్థులకు శిక్షణనివ్వడం జరిగింది. పబ్లిక్ పరీక్షలు వ్రాయుచున్న పదవ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు ఈ తరగతులు ఎంతో ఉపయోగకరమని టిఎమ్ఆర్ విద్యాసంస్థల అధినేత తంబిరెడ్డి మనోహర్ రెడ్డి తెలియజేశారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఆసక్తిగా తరగతులు వినడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తంబిరెడ్డి విజయలక్ష్మి ప్రిన్సిపల్ ఎస్కె రహంతుల్లా మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో రైసింగ్ రెయిన్‌బో వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీ లో గల శ్రీచైతన్య పాఠశాల లో ప్రైమరీ విద్యార్థులకు రైసింగ్ రెయిన్‌బో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు రంగులపై అవగాహన, నృత్యాలు, రైయిమ్స్, ఆక్టివిటీల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. వారికి నిర్వాహకులు బహుమతులుప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రూపాదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులకు రైసింగ్ రెయిన్‌బో కార్యక్రమం గురించి వివరణ ఇచ్చి ఇలాంటి వినూత్నమైన కార్యక్రమాల వలన విద్యార్థులకుచిన్న వయసు నుంచే ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, ఉత్సాహం, శారీరక, మానసిక అభివృద్ధి జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, ఇన్‌ఛార్జిలు వాసంతి, కల్పన, ప్రైమరీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మురగారెడ్డిపై తప్పుడు కేసు బనాయించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్
- ప్రభుత్వ ఆస్తులను పరిరక్షిస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్న సమాచార హక్కుల వేదిక కార్యదర్శి మురగారెడ్డి

విశాలాంధ్ర-పుత్తూరు: తిరుపతి ప్రెస్ క్లబ్‌లో గురువారం రాష్ట్ర దళిత డప్పు కళాకారుల సంఘ గౌరవాధ్యక్షుడు కె.కుమార్ రెడ్డి మాట్లాడుతూ పుత్తూరులో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహి స్తున్న శరవణ కంటి ఆసుపత్రిని మురగారెడ్డి డీఎం అండ్ హెచ్ఓకు ఫిర్యాదు చేసి, దానిని మూయించడం జరిగిందన్నారు. దీనిపై కక్షకట్టిన సదరు ఆసుపత్రి వారు ఇచ్చిన తప్పుడు ఫిర్యాదును స్వీకరించి నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను పుత్తూరు. పోలీసులు కాలరాసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఒక విద్యార్థిని నలుగురు విద్యార్థులు తీవ్రంగా కొట్టి గాయపరిచిన సంఘటనను వైరల్ చేసి, కేసు నమోదు అయ్యేలా మురగారెడ్డి పనిచేశారని, అలాగే గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ దురుసుగా ప్రవర్తించడంతో మురగారెడ్డి అతనిపై కోర్టును ఆశ్రయించి కేసు నమోదు చేయించాడని గుర్తు చేశారు. ఈ విషయాలపై పుత్తూరు పోలీసులు మురగారెడ్డిపై కక్షపూరితంగా తప్పుడు కేసును బనాయించారనిఆరోపించారు. ఇలా వ్యక్తిగత కక్షలతో మురగారెడ్డిపై పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తి వేయాలని, తప్పుడు కేసులు పెడుతున్న పుత్తూరు పోలీసులపై జిల్లా ఎస్పి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘ నేతలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో దళిత డబ్బు కళాకారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీనివాసులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సం ప్రధాన కార్యదర్శి శివ, ఏపీ యునైటెడ్ ఆశ వర్కర్స్ రాష్ట్ర నాయకులు మునేంద్ర, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు నగేష్, సామాజిక కార్యకర్త మస్తానమ్మ పాల్గొన్నారు.

పల్స్ పోలియోని విజయవంతంగా నిర్వహించండి

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలంలో ఈనెల 21వ తేదీ జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని శాంతిపురం ఎంపీడీవో కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆయన మండలంలో 6697 మంది ఐదేళ్లలోపు చిన్నారులను గుర్తించారన్నారు. వీరికి చుక్కల మందు వేసేందుకు 52 బూత్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇందులో ఏ ఒక్కరిని మినహాయింపు కాకుండా అందరికీ పోలియో చుక్కలు వేయాల్సిన బాధ్యత తమఅందరిపైనా ఉందని, దీన్ని తూచా తప్పకుండా పాటించాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

మైనర్ బాలిక అదృశ్యం.. పోలీసుల దర్యాప్తు

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలంలో మైనర్ బాలిక అదృశ్యం మండలానికి చెందిన రెడ్డివారి పల్లి గ్రామానికి చెందిన 15 సంవత్సరాల బాలిక పదవ తరగతి చదువుతున్నది. ఈమె ఈ నెల 15వ తేదీ నుండి కనిపించడం లేదంటూ వారి తల్లిదండ్రులు పోలీసు వారికి ఫిర్యాదు చేశారు. సంబంధిత రాళ్లబుదుగూరు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హెల్మెట్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-చిట్టమూరు: రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని ఎస్సై చిన్న బలరామయ్య అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని మల్లాం సివిఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు హెల్మెట్ వినియోగంపై కళాశాల ప్రిన్సిపల్ జంగిటి బాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,హెల్మెట్ ధరించకపోతే జరిగే ప్రమాదాల వల్ల ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని వివరించారు.విద్యార్థులు చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలు తెలుసుకొని,వాటిని పాటించేలా అలవాటు చేసుకోవాలన్నారు.ప్రతి విద్యార్థి తమ కుటుంబంలోని ప్రతి ఒక్కరూ వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలన్నారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,చెడు వ్యసనాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన శ్రీసిటీ స్మైల్ ఎకో ఎండి మల్లికార్జున

విశాలాంధ్ర- సత్యవేడు: జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ను సత్యవేడు శ్రీసిటీ స్మైల్ ఎకో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున గురువారం కలిశారు. ఈ నేపథ్యంలో స్మైల్ ఎకో కంపెనీలో తయారవుతున్న ఉత్పత్తులను డాక్టర్ థామస్కు వివరించారు.పైగా మహిళల రుతుక్రమ సమయంలో పరిశుభ్రతను, ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని కంపెనీలో అంతర్జాతీయ ప్రమాణాలుకు అనుగుణంగా సానిటరీ నాప్కిన్సును తయారు చేస్తున్నా మన్నారు.మహిళల ఆరోగ్యం,పరిశుభ్రత మెరుగు కోసం స్మైల్ ఎకో కంపెనీ నాప్కిన్సు తయారు చేసి అందరికీ అందుబాటులో ఉండేటట్టు చూడడం పట్ల ఈ సందర్భంగా జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కంపెనీ ఎండి మల్లికార్జునను అభినందించారు. వీలు చూసుకుని స్మైల్ ఎకో కంపెనీని సందర్శిస్తానని చెప్పారు.

దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో ఉన్న శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో సనిశెట్టి వెంకటశ్రీధర్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుస్తులు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రెడ్ సంస్థ నిర్వాహకులు సుధీర్ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఇలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వెల్లడించారు.

ఘనంగా బైరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రం లో తెలుగుదేశం నాయకులు జై కుమార్ గౌడ్ కుమారుడు సాయి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు తెలుగుదేశం నాయకులు కార్యకర్తల మధ్యలో ఘనంగా జరిగినది ఈ కార్యక్రమానికి నియోజకవర్గము నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు ప్రతి ఒక్కరు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ నాయకులు బైరెడ్డిపల్లి తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి,తెలుగుదేశం నాయకులు పలని,రాజేష్,నియోజకవర్గ బీసీ సెల్, కురుబ సంఘ నాయకులు నాగభూషణం,సిద్ధార్థ కాలేజ్ కరస్పాండెంట్ కృష్ణారెడ్డి, ఇల్లూరు బాబు రెడ్డి,దొండాళ్ళ హరి, ఆర్ఎం నాయుడు, తదితర బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల ప్రజలకు అన్నదాన కార్యక్రమం జరిగినది.

టీడీపీ సీనియర్ నాయకునికి బొజ్జల బృందమ్మ నివాళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మండలంలోని పాపనపల్లి గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీకాళ హస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ అక్కడికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు, తొట్టంబేడు టీడీపీ మండలాధ్యక్షుడు రావిళ్ల మునిరాజానాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : ఎమ్మెల్యే పాశిం

విశాలాంధ్ర-గూడూరు : ప్రభుత్వ హాస్పిటల్ కు ఎక్కువగా పేదవారు వస్తుంటారని వైద్యులు వారికి సరైన వైద్య సేవలు అందించి వారికి మనోధైర్యం కల్పించాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడించారు.గూడూరు రెండో పట్టణ పరిధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు .రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతినెల ప్రభుత్వ హాస్పిటల్స్ ను తనిఖీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని ఈరోజు అర్బన్ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశామని ఇక్కడ రోగులకు సక్రమంగా వైద్య సేవలు అందిస్తున్నారని సిబ్బందికి అభినందనలు తెలియ జేస్తున్నామని తెలిపారు.హెల్త్ సెంటర్ కు కొన్ని మౌలిక వసతులు కావాలని తెలియజేసారని కలెక్టర్ తో మాట్లాడి వాటిని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, హాస్పిటల్ చైర్మన్ రహీం, వైద్యులు పాల్గొన్నారు.

ఎన్జీవో అధ్యక్షుడిగా చెంచురత్నం యాదవ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏపీ ఎన్జీవో సంఘం శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షులుగా చెంచురత్నం యాదవ్ ను ఎన్నుకున్నారు. శ్రీకాళహస్తిలో గురువారం ఎన్జీవో సంఘం ఎన్నికలు జరిగాయి. పోటాపోటీగా జరిగిన ఎన్నికల్లో చెంచురత్నం యాదవ్ మళ్లీ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఎన్నిక సందర్భంగా ఉద్యోగుల మధ్య స్వల్ప వివాదం జరిగింది. అధ్యక్షుడిగా ఎన్నికైన చెంచురత్నం యాదవ్ ను ఉద్యోగులు సన్మానించారు. మూడోసారి కూడా తనను అధ్యక్షుడిగా ఎన్నుకొన్న సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఓటర్ల మ్యాపింగ్ లో 75శాతం పూర్తి :తహసిల్దార్

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: ఓటరు జాబితా పరంగా గంగా ధర నెల్లూరు నియోజవర్గంలో బిఎల్వోలు మ్యాపింగ్ కార్యక్రమాన్ని 70 శాతం పూర్తి చేశారని తహసిల్దార్ శ్రీనివాసులు . గురువారం తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేత వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బట్టు జంగంపల్లి దళితవాడ నుండి బాలగంగానపల్లె పోలింగ్ కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 10 కిలోమీటర్లు దూరం అయిందని, పటాలం ఎస్టి కాలనీ ఎగువ కన్యకాపురం పోలింగ్ కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 10 కిలోమీటర్లు దూరం ఉందని చెప్పారు. తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఏజెంట్ లను పెట్టుకునే వారి పేర్లు అధికారులకు నివేదిక రూపంలో అందజే యాలని ఆయన కోరారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణ లో ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ ఎస్ ఆర్ పురం తాసిల్దార్ లోకనాథం పెళ్లై , వెదురు కుప్పం తాసిల్దార్ బాబు, ఎన్ని కల డీటీ మహేశ్వరి, ఆర్ ఐ నరసింహులు,పార్టీ నేతలు వెంకటేష్ రెడ్డి, హేమ శేఖర్ రెడ్డి, లోకేష్, చెంగారెడ్డి, పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప జ్యోతి పూజోత్సవం

విశాలాంధ్ర-చిట్టమూరు :మండల పరిధిలోని మల్లాం గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో గురువారం అయ్యప్ప స్వామి 24వ జ్యోతి పూజోత్సవం దువ్వూరు శేషరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.అరటి బొదెలు, వివిధ రకాల పుష్పాలతో దేవతామూర్తులు కొలువుదీరిన అయ్యప్ప పడిని శోభాయమానంగా తీర్చిదిద్దారు. ప్రారంభంతో విఘ్నాధిపతి వినాయకుడు,పక్కనే అన్న సుబ్రహ్మణ్యస్వామి మధ్య హరిహర సుతుడు కొలువుదీరాడు. అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య మహాపడి పూజ నిర్వహిం చడంతో పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం పంచాయతీ మాజీ సర్పంచ్ పిల్లారి కుప్పం గ్రామానికి చెందిన దొరస్వామి మందడి (77) ఉదయం మరణించారు. గత కొద్దిరోజులుగా వేలూరు సర్ప హాస్పిటల్ లో చికిత్స పొందుతు న్నారు అక్కడ డాక్టర్లు పరిశీలించి ఆయన్ని ఇంటికి తీసుకెళ్లండి అని చెప్పినట్టు సమాచారం ఇంటి వద్ద గురువారం ఆయన మరణించారు.

కన్నలి కాలువపై అక్రమ దుకాణాలు

పట్టించుకోని అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు పరిధిలో గల కన్నలి కాలువ ఆక్రమణకు గురవుతోంది. రిలయన్స్ పెట్రోల్ బంక్ దగ్గర నుంచి ఎంజీఎం ఆస్పత్రి వరకు రోడ్డు పక్కన ఉన్న రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాలను వైసీపీ నాయకులు ఆక్రమించారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్నా రెవిన్యూ, నీటి పారుదలశాఖ అధికారులు దొంగ నిద్ర నటిస్తున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన అక్రమ దుకాణాలతో తరచూ ప్రమాదాలూ జరుగుతున్నాయి. రెవెన్యూ శాఖలోని కొందరు ఇంటిదొంగలు ఆక్రమణ దారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇచ్చి వారిని కాపాడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కొందరు అధికారులకు మామూళ్ళు ఇచ్చి ఈ దుకాణాలు నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కూటమి నాయకులు స్థానిక శాసనసభ్యులు సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా... ఆక్రమణలను వెంటనే తొలగించమని సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులకు ఆయన ఆదేశించారు. అయినా తొట్టంబేడు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఆదవరం అటవీ పరిధిలో 6ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ఒక స్మగ్లర్ అరెస్టు - ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసిన టాస్క్ ఫోర్స్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి మండలం ఆదవరం అటవీ పరిధిలో ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లరును టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి ఒక ద్విచక్రవాహనాన్ని సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు గారి కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో. ఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ కే.మహేశ్వర నాయుడు టీమ్ స్థానిక ఎఫ్బీఓ పి. దామోదరరావుతో కలిసి చెల్లూరు డ్యాం నుంచి బుధవారం రాత్రి నుంచి కూంబింగ్ చేపట్టారు. వీరు ఆదవరం అటవీ ప్రాంతంలోని తీర్థాలపాల కోన వద్దకు చేరుకోగా, అక్కడ కొంత మంది వ్యక్తులు గుమికూడి కనిపించారు. వ్యక్తి ఉపయోగించిన ద్విచక్ర వాహనం కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకుని, పట్టుబడిన వ్యక్తితో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన వ్యక్తిని డీఎస్పీ వీ. శ్రీనివాసరెడ్డి, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్ విచారించారు. ఎస్ఐ సీ హెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అమ్మవారిని దర్శించుకున్న విల్లిపుత్తూరు జీయర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని శ్రీ విల్లి పుత్తూరు జీయర్ శ్రీ శఠగోప రామానుజ జీయర్ స్వామీజీ గురువారం దర్శించు కున్నారు. ఆలయం వద్ద వారికి ఆలయ డిప్యూటీ ఈవో హరేంద్రనాథ్, ఎఈవో దేవరాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణ మూర్తి, సూపరింటెండెంట్లు రమేష్, ముని చెంగ్రాయలు, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, చలపతి, సుబ్బరాయుడు, సుభాస్కర్ నాయుడు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న జీయర్ శ్రీ శఠగోప రామానుజ జీయర్ స్వామీజీ కి ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

అమ్మవారి సేవలో మధ్యప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని మధ్యప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకట రమణ గురువారం దర్శించుకున్నారు. ఆలయం వద్ద వారికి ఆలయ డిప్యూటీ ఈవో హరేంద్రనాథ్, ఎఈవో దేవరాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణ మూర్తి, సూపరింటెండెంట్లు ముని చెంగ్రాయలు, రమేష్, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, చలపతి, సుబ్బరాయుడు, సుభాస్కర్ నాయుడు, ప్రోటోకాల్ జార్జి కోటేశ్వరరావు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

ముక్కంటిని దర్శించుకున్న అవినాష్ అట్టడ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం నేషన్ కన్జుమర్ రైట్స్ కమిషన్ (ఆపరేషన్స్, అబ్జర్వర్) రాష్ట్ర చైర్మన్ డాక్టర్ అవినాష్ అట్టడ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయం వద్ద అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్లేస్‌మెంట్ సాధించిన అపోలో యూనివర్సిటీ విద్యార్థులు

ఇరాక్ బాగ్దాద్‌లో తెలుగు విద్యార్థులకు ప్రతిష్టాత్మక ఉద్యోగాలు

విశాలాంధ్ర - చిత్తూరు : అంతర్జాతీయ ఉపాధి రంగంలో ది అపోలో యూనివర్సిటీ మరో ఘనత నమోదు చేసింది. యూని వర్సిటీ స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌కు చెందిన డివిజన్ ఆఫ్ అలైడ్ హెల్త్ సైన్సెస్‌లోని బీఎస్సీ ఇమేజింగ్ టెక్నాలజీ విద్యార్థులు ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో అపోలో హాస్పి టల్స్ నిర్వహణలోని ఇంటర్నల్ సెక్యూరిటీ ఫోర్సెస్ హాస్పిటల్‌లో రేడియాలజీ టెక్నీషి యన్లుగా అంతర్జాతీయ ఉద్యోగాలు సాధిం చారు. ఈ ప్లేస్‌మెంట్‌లో గుంటూరుకు చెం దిన అరుణ్‌కుమార్ సురవరపు, శ్రీకాకుళం జిల్లాకు చెందిన సయ్యద్ ఇమామ్ ఖాజా ఎంపిక కయ్యారు. అత్యున్నత వేతన ప్యాకే జీతో పాటు వసతి, భోజనం, విమాన టికెట్లు, వీసా ప్రక్రియ వంటి అదనపు సదు పాయాలను కూడా వారు ఉచితంగా పొంద నున్నట్లు యూనివర్సిటీ ప్లేస్‌మెంట్ అధికా రులు తెలిపారు. అపోలో యూనివర్సిటీ నుంచి విద్యార్థులు విదేశీ ఆసుపత్రుల్లో ఉద్యో గాలు పొందడం యూనివర్సిటీ అకడమిక్ నాణ్యతకు నిదర్శనంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విదేశాల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ అభినందించారు. ఈ విజయం ద్వారా యూనివర్సిటీలో అమలవుతున్న బల మైన అకడమిక్ పునాది, ఆధునిక క్లినికల్ శిక్షణ, అంతర్జాతీయ ప్రమాణాలకు అను గుణమైన విద్యా విధానం స్పష్టమ వుతోందని ఆయన పేర్కొన్నారు. గ్లోబల్ హెల్త్‌కేర్ అవసరాలకు తగిన నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించడంలో అపోలో యూనివర్సిటీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొ. కె. భాస్కర్‌రెడ్డి, ఇతర ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొని ఎంపికైన విద్యార్థు లను అభినందించారు. అంతర్జాతీయ కెరీర్ అవకాశాలను అందించిన అపోలో హాస్పి టల్స్‌కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రేపు అపోలోలో జాతీయ సదస్సు చిత్తూ రులోని ది అపోలో యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో శని వారం "హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్"పై ఒకరోజు జాతీ య స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు దక్షిణాది నాలుగు రాష్ట్రాల నుంచి 150 మందికిపైగా ప్రతినిధులు హాజరుకాను న్నారు. సదస్సుకు ముఖ్య అతిథిగా కడప యోగి వేమన యూనివర్సిటీ వైస్ - ఛాన్సలర్ ప్రొ. రాజశేఖర్ బెల్లమ కొండ పాల్గొననున్నారు అపోలో యూని వర్సిటీ వైస్ - ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్, రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు ఈ కార్యక్రమానికి ప్రధాన మార్గదర్శకులుగా వ్యవహరించనున్నారు. అతిథులుగా అపోలో నాలెడ్జ్ సిటీ సీఈఓ శివరామకృష్ణన్ వెంకటే శ్వరన్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ ప్రొ. జి.వి. ఆర్.కె. ఆచార్యులు పాల్గొంటారు. ఈ సద స్సుకు స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డా. రామయ్య ఇటుమల్ల కన్వీనర్‌గా వ్యవహరి స్తున్నారు. హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్‌లో వస్తున్న ఆధునిక మార్పులు, సవాళ్లు, అవకాశాలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించనున్నారు. పలువురు నిపుణులు హెల్త్‌కేర్ రంగంపై ప్రెజెంటేషన్లు ఇవ్వనున్నారు.

క్విజ్ విజేత కడప

- వక్తృత్వపు పోటీలో విజేత తిరుపతి సర్కిల్
- 21వ తిరుపతిలో మంత్రి గొట్టిపాటిచే బహుమతుల ప్రధానం
- ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో కడప జిల్లా విద్యార్థులు, వక్తృత్వ పోటీల్లో తిరుపతి సర్కిల్ విద్యార్థి విజేతలుగా నిలిచారని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ఇంధన పరిరక్షణ అంశంపై జిల్లా స్థాయిల్లో క్విజ్, వక్తృత్వపు పోటీలను నిర్వహించారు. జిల్లాల పరిధిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అయా జిల్లా కార్యాలయాల ద్వారా ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీస్ నుంచి బుధవారం సాయంత్రం ఫైనల్ రౌండ్ పోటీలను నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కడప జిల్లా నుంచి జీవీవీ నాగిరెడ్డి (10వ తరగతి, ఏపీ మోడల్ స్కూల్, ఖాజీపేట), ఇ. నాగ రిషిత (10వ తరగతి ఏపీ మోడల్ స్కూల్, ఖాజీపేట), వై. ప్రణీత్ రెడ్డి (9వ తరగతి, ఎస్పీ సీఎం మున్సిపల్ హై స్కూల్, రామేశ్వరం, ప్రొద్దటూరు), వి. వైష్ణవి (9 వ తరగతి, వై వి ఎస్ మున్సిపల్ హై స్కూల్, ప్రొద్దటూరు) బృందం విజేతగా నిలిచింది. ఇక ఎస్. అఫీఫా ఫిర్దౌజ్ (9వ తరగతి), ఎంసీ సాయికిరణ్ (9వ తరగతి), పి సమీరా భాను (9వ తరగతి), కె ప్రణీత సాయి శ్రీ యాదవ్ (8వ తరగతి), రవీంద్ర విద్యానికేతన్ కర్నూలు బృందం ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే పి. ధాత్రి సాయి (9వ తరగతి) కే. మోక్షిత (9వ తరగతి, జిల్లా పరిషత్ హై స్కూల్, వరిగొండ), జి. రూపిక (9వ తరగతి) ఎస్కే సనీలా (9వ తరగతి, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కావలి) బృందం తృతీయ స్థానంలో నిలిచింది. వక్తృత్వపు పోటీల్లో విజేతగా తిరుపతి సర్కిల్‌ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వక్తులతో పోటీల్లో తిరుపతి సర్కిల్ గూడూరులోని సిఎస్ ఎం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జె. అద్రిజా రావు మొదటి స్థానంలో నిలువగా, చిత్తూరు జిల్లా పైపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కే.మనీషా ద్వితీయ స్థానంలోనూ, అనంతపురం జిల్లాలోని లక్ష్మీ ఎనర్జీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న టి. యశస్విని తృతీయ స్థానంలో నిలిచారు. ఈ పోటీలను స్వయంగా పర్యవేక్షించిన ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా వారికి సలహాలు, సూచనలు అందించారు. కాగా, ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా తిరుపతిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న బి. గుర్రప్ప, ఎన్. సౌజన్య, ఇ. లత. ఎస్. కోదండపాణి, కే.మేఘనాథ్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (టెక్నికల్ హెచ్‌ఆర్ డి) కె. గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆది శేషయ్య, పి.హెచ్. జానకిరామ్, జనరల్ మేనేజర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.విజేతలకు 21వ తేదీన బహుమతుల ప్రదానంఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలోఇంతన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 20, 21వ తేదీల్లో తిరుపతి పాత తిరుచానూరు రోడ్డులోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ నందు సైన్స్ ఎగ్జిబిషన్‌లో స్టాల్స్ పోటీలను నిర్వహిస్తామని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి వెల్లడించారు. క్విజ్, వక్తృత్వపు, స్టాల్స్ నిర్వహణ పోటీల్లో విజేతలకు ఈనెల 21వ తేదీన రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

తిరుమలలో రెచ్చిపోయిన తమిళ యువకులు

శ్రీవారి ఆలయం ముందు రాజకీయ పార్టీ బ్యానర్

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట తమిళనాడుకు చెందిన కొందరు భక్తులు రాజకీయ బ్యానర్ తో హల్ చల్ చేశారు. అన్న డీఎంకే పోస్టర్లను ప్రదర్శిస్తూ వీడియో చిత్రీకరించారు. సోషల్ మీడియాలో ఇది ఇప్పుడు వైరల్ గా మారింది. తిరుమల కొండపై రాజకీయ ప్రచారాల పై నిషేధం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా తమిళ నాడు భక్తులు ప్రవర్తించడంపై టీటీడీ స్పందించింది. తమిళనాడుకు చెందిన భక్తులు శ్రీవారి ఆలయ పరిసరాల్లో రాజకీయ నేతల ఫోటోలతో ఉన్న బ్యానరును ప్రదర్శించారు. టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవ హరించినట్టు మా దృష్టికి వచ్చింది. ఆ బ్యానర్ను ప్రదర్శించడమే

కాకుండా రీల్స్ తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్టు తెలిసింది. సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని టీటీడీ సీపీ ఆర్వో ఓ ప్రకటనలో తెలిపారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
సబ్-ఎడిటర్స్ కావలెను
తిరుపతి ఎడిషన్ ఆఫీసులో పనిచేయుటకు సబ్-ఎడిటర్స్ కావలెను.
తెలుగు భాషపై పట్టు, వార్తలు, సామాజిక, రాజకీయ అంశాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలి.
విద్యార్హతలు: డిగ్రీ పాసైయుండి తెలుగు టైపింగ్, ఫొటో షాప్, క్వార్క్ ఎక్స్‌ప్రెస్‌లో పేజీలు పెట్టగలిగి ఉండాలి.
గమనిక: అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఎడిషన్ మేనేజర్
అడ్రస్: విశాలాంధ్ర ఎడిషన్ కార్యాలయం, డోర్ నెం.9-91/5, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా దామినేడు, తిరుపతి రూరల్. సెల్: 9490952129